
ప్రజాశక్తి
శనివారం 27 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సమయపాలన పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పనులలో నిర్దిష్టమైన సమయపాలనను కార్మికులంతా పాటించేలా పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక తడికల బజార్, తోటబడి, పత్రి వారి వీధి, స్టోన్ హౌస్ పేట, కాంతమ్మ ఆశ్రమం, ఏసీ నగర్ తదితర ప్రాంతాల్లోని మస్టర్ పాయింట్లను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలోని సిబ్బంది క్రమం తప్పకుండా మస్టర్ పాయింట్లలో హాజరు వేయించుకోవాలని, కార్మికులంతా నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. అనంతరం తోటబడి, పప్పుల వీధి, వాటర్ ట్యాంక్ లలోని తాగునీటి పంపింగ్ స్టేషనులను పరిశీలించారు.నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, సిబ్బంది, శానిటేషన్ విభాగం సూపర్ వైజర్లు ఉన్నారు.



'నుడా'కు అవినీతి మరకలు .!

నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (నుడా)లో భారీగా అవినీతి జరిగినట్లు నిర్ధారణకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. నుడా ఏర్పాటు నుంచి అక్రమ లేవుట్లు భారీగా వెలిశాయి. వీటికి కొందరు అధికారపార్టీ నేతలు, అధికారుల అండదండలతో అనుమతులు మంజూరు చేశారని గతంలోనే ఆరోపణలు వచ్చాయి. నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ నేరుగా అప్పటి సిఎంకు నుడా అక్రమాలపై అధికారుల చేత లేఖ రాయించారు. నుడా పరిధిలో ఇప్పటికే అనేక మంది ప్లాట్లు కొనుగోలు చేసి, ఇళ్ల నిర్మాణాలు చేశారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పి. నారాయణ ఆదేశాలతో ఈనెల 2న ముగ్గురు ప్రత్యేక అధికారులను ఇందుకోసం నియమించారు. జిల్లా వ్యాపితంగా సర్వే నిర్వహిస్తున్నారు. దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ప్రభుత్వానికి నివేదిక తయారుచేస్తున్నట్లు సమాచారం. అందరూ జేబులు నింపుకున్నా ఇప్పుడు ప్లాట్ల కొనుగోలుదారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

- ◆భారీగా అక్రమ లేవుట్లు
- ◆ముగ్గురు అధికారుల ప్రత్యేక సర్వే
- ◆విచారణ చివరి దశకు..
- ◆అక్రమార్కుల్లో ఆందోళన

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ(నుడా)ను 2017 మార్చి 24న అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కావలి నుంచి సూళ్లూరుపేట వరకు జాతీయ రహదారి వెంబడి ఉండే ప్రాంతాలను నుడా పరిధిలో చేర్చారు. అప్పటి వరకు మున్సిపాలిటీ, గ్రామాల పరిధిలో భవన నిర్మాణానికి అనుమతులు వచ్చేవి. జిల్లా పరిధిలో 1,644 స్క్వేయర్ కిలో మీటర్లు నుడా పరిధిలోకి వస్తుంది. ఇందులో 151 గ్రామాలు, 21 మండలాలున్నాయి. నెల్లూరు జిల్లా పరిధిలో 145 గ్రామాలు, 19 మండలాలు, చిత్తూరు జిల్లాలో 11 గ్రామాలు, 2 మండలాలు నుడా పరిధిలోకి వస్తున్నాయి. జిల్లా వేగంగా అభివృద్ధి చెందడంతో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగింది. వ్యవసాయ భూముల నుంచి అనేక చోట్ల భారీగా లేఅవుట్లు వెలశాయి. ఇప్పటి వరకు సుమారు 4 వేల ఎకరాల్లో లేవుట్ల నిర్మాణం జరిగినట్లు సమాచారం. గతంలో అధికారపార్టీ నేతల ప్రోత్సాహం, అధికారులు మెతకవైఖరిలో అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేశారని తెలుస్తోంది. ఒక లే అవుట్ ఏర్పాటు చేయాలంటే రోడ్లు, పార్కు, సామాజిక అవసరాల కోసం స్థలాలు కేటాయించాలి. 30 అడుగుల రోడ్లు ఉండాల్సిన చోట 20 అడుగులు కుదించడం, సామాజిక అవసరాలకు ఇవ్వాల్సిన స్థలాల్లోనూ ప్లాట్లు నిర్మాణం చేయడంతో కొందరు నాయకులు, అధికారులు జేబులు నింపుకొని అక్రమంగా అనుమతులు ఇచ్చారని ఆరోపణలు న్నాయి. అల్లీపురం, పొదలకూరు, కావలి, నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు విమర్శలున్నాయి. అల్లీపురం వద్ద ఇరిగేషన్ స్థలం సుమారు 6 ఎకారలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేశారు. కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసు కోవాలని చెప్పినా గత ప్రభుత్వంలో పట్టిం చుకోలేదు. పొదలకూరు ప్రాంతంలో అక్రమ లేవుట్లు ఉన్నాయంటూ టిడిపి, వైసిపి నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ వ్యవ హారంలో కోట్ల రూపాయాలు చేతులు మారి నట్లు తెలుస్తోంది. అమాయక ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి ప్రతినిత్యం ఆందోళన చెందుతున్నారు. ముక్కాల ద్వారకానాథ్ చైర్మన్‌గా ఉన్న సమ యంలో 180 అక్రమ లేవుట్లు ఉన్నాయని, అధికారుల చేత అప్పటి సిఎం జగన్‌మో హన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి అదిగో, ఇదిగో అంటూ కాలం గడుపుతున్నారు.



నగరంలోని నుడా కార్యాలయం

ముగింపు దశకు సర్వే..!

నుడా పరిధిలో జరిగిన అక్రమ లేవుట్లు వ్యవహారం తేల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2న జిఒ ఆర్‌టి నెంబర్ 466 విడుదల చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరి అనిల్‌కుమార్ సింగాల్ ఉత్తర్వులిచ్చారు. ముగ్గురు ప్రత్యేక అధికారులను ఇందుకోసం నియమించారు. కె. నాగ సుందరి (విజయవాడ ఎపి టిడ్కో అడిషన్ డైరెక్టర్) డి. రాంబాబు (జాయింట్ డైరెక్టర్ , డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ మంగళగిరి) పి. మధుకుమార్ (రిజనల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ గుంటూరు) ఇరవై రోజుల నుంచి ముగ్గురు అధికారులు జిల్లా వ్యాపితంగా అన్ని లేవుట్లును పరిశీలిస్తున్నారు. అనుమతుల న్నాయా ? సక్రమమా అక్రమమా ? నిబంధనలు పాటించారా ? ఏ సమయంలో ఎలా జరిగింది ? ఎవరు అనుమతిచ్చారు ?; ఇలాంటి అనేక విష యాలను పరిశీలిస్తున్నారు. సర్వే ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇప్పటికే నివేదికలు తయారుచేసినట్లు సమా చారం. ఎవరికి తెలి యకుండా నేరుగా వెళ్లి సమగ్ర దర్యాప్తు చేస్తు న్నారు. రాజకీయ నాయకులు, అధికారులకు సాయం చేసిన వారు మా పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్లాట్లు తీసుకున్న లబ్ధిదారులు, భవన నిర్మాణాలు చేసిన వారు ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఈ ప్రభుత్వమైనా అక్రమాలపై చర్యలు తీస ఎకుం టుందా ? తూతూ మంత్రంగా చేస్తుందా ? చూడాలి.

చిన్న కెఎన్ఆర్ పాఠశాల సన్‌షెడ్ కూలి

విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి-నెల్లూరు :పాఠశాల సన్‌సైడ్ కూలి విద్యార్థి దుర్మరణం చెందిన సంఘటన స్థానిక భక్తవత్సలనగర్‌లోని చిన్న కెఎన్ఆర్ పాఠశాల (ఎయిడెడ్)లో శుక్రవారం జరిగింది. వివరాల మేరకు 9వ తరగతి చదువుతున్న గురుమహేంద్ర (15) శుక్రవారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది. నాడు -నేడు పథకం కింద పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతోంది. అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు సెకండ్ ఫేస్‌లో పనులు జరుగు తున్నాయి. పాఠశాల గదికి సంబంధించిన కిటికి ఏర్పాటు చేసేందుకు నిర్మించిన సన్‌సైడ్ ఊడి విద్యార్థిపై పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి గురుమహేంద్ర ఘటన స్థలంలో కుప్పకూలి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సర్వశిక్షా అభియాన్ అధికారి సిహెచ్ ఉషారాణి, వేదాయపాళెం పోలీసు స్టేషన్ పోలీసులు, నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి, పలు శాఖల అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆర్డిఓ మలోల, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, గునుకుల కిషోర్ తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు.





కూలిన పాఠశాల సన్ షెడ్ , ఇన్‌సెట్లో మృతిచెందిన విద్యార్థి గురుమహేంద్ర

బాధిత కుటుంబానికి రూ 5 లక్షలు పరిహారం : కలెక్టర్

నగరంలోని చిన్న కేఎన్ఆర్ హైస్కూల్లో శుక్రవారం ప్రమాదవశాత్తు గోడ కూలి మృతిచెందిన 9వ తరగతి విద్యార్థి గురు మహేంద్ర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించిందని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. శనివారం మంత్రి, శాసనసభ్యుల చేతుల మీదుగా విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయాన్నిఅందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ ఈ సంఘటన దురదష్టకరమన్నారు.

ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్

నగరంలోని చిన్న కెఎన్ఆర్ పాఠశాల సన్‌షెడ్ కూలి విద్యార్థి మృతిచెందడంపై సమగ్ర విచారణ జరపాలని -ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు.



బాలుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు

సముద్ర ఆధారంగా జీనవం సాగిస్తోన్న పట్టపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కలిశారు. మత్స్య సహకార సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా మత్స్యకారుల నాయకులు రవిచంద్రను ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో 2.50 లక్షల మంది పట్టపు కులానికి చెందినవారు ఉన్నారని ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో వాడ బలిజ, పల్లె, నెయ్యల, పట్టపు కులాలకు కలిపి మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేశారని బీదకు నాయకులు వివరించారు. పట్టపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని బీద హామీ ఇచ్చారు.



బీద రవిచంద్రతో భేటీ అయిన మత్స్యకార నాయకులు

'నూతలపాటి'కి సిపిఎం నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం, చేవూరుకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి నరసింహం అనారోగ్యం బాధపడుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం కందుకూరు పట్టణ సిపిఎం నాయ కులు, కార్యకర్తలు శుక్రవారం పరామర్శించారు. చేవూరు గ్రామ సర్పంచ్‌గా సిపిఎం నాయకుడిగా నూతలపాటి నరసింహం ప్రజలకు చేసిన సేవలను ఈ సం దర్భంగా గుర్తు చేసుకున్నారు. నరశింహం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిం చారు. సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్, నాయకులు డి రామ్మూర్తి , సిపిఎం మాజీ కౌన్సిలర్ నాదెళ్ళ కోటేశ్వరావు, మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా, కందుకూరు పట్టణ మహిళా సంఘం నాయకులు ఎస్.కె మల్లిక ఎం పద్మ, సిఐటియు నాయకులు ఎస్ పవన్ కుమార్ టి వెంకటరావు, ఎం ప్రసాద్, ఎస్కే అస్మా ,డి ఎం రాయుడు ఉన్నారు.




నూతలపాటి నరశిహంను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ఉచిత పశు వైద్య శిబిరం

వెంకటాచలం : గొలగమూడిలో శుక్రవారం వెంకటాచలం స్వర్ణ భారతి ట్రస్ట్ మండవ ఫౌండేషన్ పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెంకటాచలం పశువైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మందావ ఫౌండేషన్ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు నాయుడు ఇద్దరు విచ్చేసి పశువులను పరిశీలించారు. పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.


మంత్రి 'కొల్లు'ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను తోటపల్లిగూ డూరు మండల కో డూరు గ్రామ పంచాయతీ పాతపాలెం టిడిపి నాకులు కాపు ముక్కంటి రామలింగయ్య, నడుమ కాపు పా మంజి ఏడు కొండలు, కంజి సాయిరామ్, పామంజి గో విందయ్య, పామంజి దొరబా బు తదితరులు శుక్రవారం కలిశారు. జిఒ నెంబర్ 217 రద్దు చేసినందు కు వారు మంత్రి రవీంద్రకు కతజ్ఞత లు తెలిపారు. మంత్రి పదవి వరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరిం చే విష యంలో చొరవ చూపాలని మంత్రి రవీంద్ర మ త్స్యకార నాయకులకు సూచించారు.



కేసులను ఎత్తివేయాలి : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 మే నెల నుంచి 2024 జూన్ నెల వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకొని టిడిపి కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కందు కూరుకు చెందిన టిడిపి నేతలు కరారు. శుక్రవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (జగన్ మోహన్ రెడ్డి) ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు మోషే తెలిపారు. అధ్యక్షులను కలిసిన వారిలో మోషేతో పాటుగా ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ ఉన్నారు.



పల్లా శ్రీనివాసరావును కలిసిన టిడిపి నేత మోషే

గ్రామసభల్లో సమస్యలు పరిష్కారం

వలేటివారిపాలెం : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజల సమక్షంలో వారి గ్రామంలోనే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ యు శేషుబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొండసముద్రం గ్రామ సచివాలయం వద్ద అధికారులు గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మన్నం వెంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడారు. మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామ పంచాయతీ విస్తరణాధికారి కె సుమంత్, పంచాయతీ కార్యదర్శి కె కుమార్, సచివాలయం సిబ్బంది షేక్ ఖాదర్ బాషా, సిహెచ్ అశోక్, కె హిమబిందు, సురేఖ, గ్రామ నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, మన్నం వెంకట రమేష్, అంగన్ వాడీ, ఆశా వర్కర్లు ఉన్నారు.



'టిఆర్ఆర్'లో ముగిసిన జాతీయ సెమినార్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ' టిఆర్ఆర్' ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశంలో ఆర్థిక సేవలు- అవకాశాలు, సమస్యలు , సవాళ్లు అను అంశం మీద గత రెండు రోజులుగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషియల్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సెమినార్ ముగిసింది. శుక్రవారం ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించి అనేక అంశాలు చర్చకు వచ్చాయి. దేశంలోని అనేక విశ్వ విద్యాలయాలు, కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు తమ పరిశోధన పత్రాలను ప్రవేశ పెట్టారు. ఈ పరిశోధన పత్రాలపై చర్చా కార్యక్రమానికి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చీరాల శంకర్రావు సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం.రవికుమార్ అధ్యక్షత వహించారు. సెమినార్ విజయవంతంగా నిర్వహించిన కళాశాల అర్థశాస్త్ర విభాగాన్ని, సెమినార్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్రని అభినందించారు. సెమినార్ కు సహకరించిన ఐసిఎస్ఎస్అర్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్ అర్థశాస్త్ర ప్రొఫెసర్, అలోక్ కుమార్ మిశ్రా తన సందేశాన్నిస్తూ ఈ అంశం మీద సెమినార్ నిర్వహించడానికి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం ఎంచుకోవటం సరైనదని పేర్కొన్నారు. ఈ సెమినార్ లో డిజిటల్ బ్యాంకింగ్, క్రిప్టో కరెన్సీ, మొబైల్ బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాల ద్వారా మహిళా సాధికారత సాధన అను అంశాల మీద చర్చలు జరిగినట్టు తెలిపారు.. డాక్టర్ చీరాల శంకర రావు మాట్లాడుతూ ఈ సెమినార్ లో ఎంతోమంది ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రఖ్యాతిగాంచిన ప్రొఫెసర్లు వచ్చి తమ యొక్క విలువైన జ్ఞానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని తెలిపారు.. సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ క్రౌడ్ ఫండింగ్, వివిధ యాప్ల యొక్క పని విధానం గురించి వివరించారు.. సెమినార్ కు సహకారం అందించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు, బోధ నేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ శంకర్రావు

లింగసముద్రంలో స్థల వివాదం

- ○టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ
- ○చెదరగొట్టిన పోలీసులు
- ○రేకుల షెడ్డు కూల్చివేత

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రంలోని మీసేవా కేంద్రం దగ్గరనున్న స్థలం విషయంలో టిడిపి వైసిపి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఆర్అండ్ బి రోడ్డు పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని ఓ వైసిపి నాయకుడు ఆక్రమించి రాత్రికి రాత్రే రేకుల షెడ్డు వేశాడు. దీంతో శుక్రవారం ఉదయం ఈ రేకుల షెడ్డు తొలగింపు సందర్భంగా టిడిపి వైసిపి నాయకుల మధ్య వాగ్వివాదం జరిగి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో ఘర్షణ జరిగింది. స్థలంలో ప్రయాణికుల కోసం బస్సు సెంటర్ నిర్మించాలని టిడిపి నేతలు మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులను కోరారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకుడు వరికూటి కష్ణారెడ్డి గురువారం అర్ధరాత్రి రేకుల షెడ్డు నిర్మించారు. రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్డును తొలగించాలని టిడిపి నాయకులు ఎంపిడిఒ శ్రీనివాసులు కోరారు. పంచాయతీ కార్యదర్శి ఎం మాధవరావు రేకుల షెడ్డు వద్దకు వచ్చి పరిశీలించారు. ఉదయం 11 గంటలకు లింగసముద్రం ఎస్‌క్మి ఎం బాజీ బాబు పంచాయతీ కార్యదర్శి విఆర్ఒ అక్కడ చేరుకున్నారు. టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో అదే సమయంలో అక్కడికి వచ్చిన కష్ణారెడ్డిని ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డు ఎలా నిర్మించారని పంచాయతీ కార్యదర్శి మాధవరావు అడగ్గా తన సొంత స్థలం ముందు ఈ స్థలం ఉందని అందుకే రేకుల షెడ్డు నిర్మించానని తెలిపారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి చెప్పారు.ఆ స్థలంలో చాలామంది కట్టడాలు నిర్మించారని, వారందరికీ నోటీసులు ఇచ్చి తనకూ కూడా నోటీసులు ఇస్తే తొలగిస్తానని కష్ణారెడ్డి చెప్పారు. దీంతో రాత్రికి రాత్రే ఎందుకు అక్రమ కట్టడం చేపట్టారని అంత అవసరం ఎందుకు వచ్చిందని టిడిపి అడప రంగయ్య,గాలంకి ప్రసాద్,జంపాల శివప్రసాద్ ,మద్దెల రామారావు మైల కేశవరావు, అర్ధాకుల పెద్ద సత్యం,బొజ్జ శ్రీనివాసులు వాదనకు దిగారు.షెడ్డును వెంటనే తొలగించాలని చెప్పారు. వైసిపి నాయకుడు కష్ణారెడ్డికి కొంత సమయం ఇవ్వాలని టిడిపి నాయకుడు ఉప్పత్తి బాబు రెడ్డి మరికొందరు వైసిపి నేతలు టిడిపి నేతలకు నచ్చచెప్పారు. అదే సమయంలో వైసిపి, టిడిపి నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. పోలీసులు చెదరగొట్టడంతో ఘర్షణ సదు మణిగింది.ఎస్సై బాజీ బాబు గుడ్లూరు వలేటివారి పాలెం ఎస్ఐలు లక్ష్మణరావు, బాల మహేంద్ర నాయక్ తన సిబ్బందితో గొడవలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాధవరావు, విఆర్ఒ మస్తాన్ వలి రేకుల షెడ్డును జెసిబి ద్వారా కూల్చివేశారు. ఆ సంఘటన అనంతరం కందుకూరు డిఎస్‌పి ఏ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.



రేకుల షెడ్డును కూల్చివేస్తున్న దృశ్యం

వాటర్ బేస్ కంపెనీలో వైసిపి పెత్తనం లేదు..

మండల కన్వీనర్ శంకరయ్య గౌడ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరక విపూడి పంచాయతీ పరిధిలోని వాటర్ బేస్ లిమిటెడ్ కంపెనీలో వైసీపీ హవా ఎప్పుడూ లేదని ఆ పార్టీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ వాటర్ బేస్ ఎజిఎం ఉత్తమ్ కుమార్ రెడ్డిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ సంద ర్భంగా వా టర్ బేస్ కంపెనీలో వైసిపి హవా సాగుతోందని వచ్చిన వార్తల ను శంకరయ్య గౌడ్ ఖండించారు. గత ఐదు సంవత్సరాల వైసిపి అధికారంలో ఉన్న సమయంలో వాటర్ బేస్ కంపెనీలో కాంట్రాక్టు పనులన్నీ వైసిపికి ఇవ్వలేదన్నారు. వాటర్ బేస్ కంపెనీ స్థాపించినప్పటి (1993) నుంచి ఇప్పటి వరకు టిడిపి నాయకులు వాంకిలి శ్రీనివాసులు కంపెనీలో కాంట్రాక్టు పనులు కొనసాగిస్తూ వస్తున్నాడని శంకరయ్య గౌడ్ తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపికి చెందిన నెల్లిపూడి సుధాకర్, జిలానిలు నేటికీ వాటర్ బేస్ లో పనులు చేసుకొంటూనే ఉన్నారన్నారు. టిడిపి నేత నెల్లిపూడి సుధాకర్ ఇంట్లో వారికి ఉద్యోగాలు ఇచ్చారని శంకరయ్య గౌడ్ తెలిపా రు. టీడీపీకి చెందిన వారు నేటికీ వాటర్ బేస్ లో ఉద్యో గాలు చేస్తూనే ఉన్నారన్నారు. వైసిపిఅధికారం లోకి వచ్చిన తర్వాత వాటర్ బేస్ కంపెనీలో పనులు చే స్తున్న, ఉద్యోగాలు చేస్తున్న టీడీపీ వారికి ఎటువంటి ఇ బ్బందులు పెట్ట కుండా కొనసాగించినట్లు శంకరయ్య గౌ డ్ స్పష్టం చేశారు. వైసిపిపై తప్పుడ ప్రచారం మానుకోవాలని టిడిపి నాయకులకు ఆయన హితవు పలికారు.



శంకరయ్య గౌడ్

సిఐటియు సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :నెల్లూరులో ఆగస్టు 16, 17, 18 తేదీల్లో జరిగే సిఐటియు రాష్ట్ర కౌ న్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వెంకన్నపాలెం, శరత్ రొయ్యల ఫ్యాక్టరి వద్ద కార్మికు లతో గేట్ మీటింగ్ జరిగింది. రాజా మాట్లా డుతూ కేంద్రంలో బిజెపి మూడో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరే క చట్టాలను, ప్రభుత్వ పరిశ్రమల ప్రయివేటీకరణను కేంద్ర ప్రభుత్వం వే గవంతంగా అమలు చేస్తుందని రాజా విమర్శించారు.నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ ట్రెజరర్ శివ, కమిటీ సభ్యులు గణే ష్, అశోక్, సంగవరపు వెంకటేశ్వర్లు, పిట్టి కార్తీక్, సంగవరపు శివ శంకర్, నీళ్ల రాము, బి శంకర్ ఉన్నారు.



కిలో టమోట ధర రూ. 38

వినియోగదారులకు కొద్దిగా ఊరట

ప్రజాశక్తి-కందుకూరు :గత నెల రోజులుగా టమోటాల ధర పెద్దఎత్తున పెరిగింది. దీంతో ప్రజలు టమోటాలు కొనడం భారంగా మారింది. రూ. 25 ఉన్న టమోటాలు కేజీ ధర క్రమక్రమంగా పెరుగుతూ రూ. 100 చేరింది. రోజు రోజుకి తగ్గుతూ శుక్రవారం కేజీ టమోటా ధర 38 తగ్గింది. గురువారం మార్కెట్లో కేజీ టమాటాలు రూ. 58 రూపాయలు పలకగా ఒక్కరోజులో కేజీకి రూ. 20 రూపాయలు తగ్గటం కొనుగోలుదారులకు కొంత ఊరట కలిగింది. టమోటాలు ధర అయితే తగ్గింది కానీ ఇతర రకాల కూరగాయల ధరలు మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. రెండు రోజుల కిందట వరకు కేజీ రూ. 40 రూపాయలు పలికిన బీరకాయల ధర 60 రూపాయలకు చేరడం విశేషం. అన్ని రకాల కూరలు పెరిగాయి. దీంతో వినియోగదారులకు భారంగా మారాయి.



ఎంఎల్ఎ 'సోమిరెడ్డి'కి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - వెంకటాచలం : మండలంలోని పూడిపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు.దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంఎల్ఎ సోమిరెడ్డికి కృతజ్ఞతుల తెలిపారు.

వైభవంగా చర్చి వార్షికోత్సవం

తోటపల్లిగూడూరు : ముత్తుకూరు మండలం పైనంపురంలోని మంచికాపరి సంఘం 20వ వా ర్షికోత్సవ పండుగలు గురువారం రాత్రి అత్యంత ఘనంగా జరిగాయి. సంఘకాపరి, పాస్టర్ జాన్సన్ పర్యవేక్ష ణలో జరిగిన ఈ వార్షికోత్సవ పండు గలకు ముఖ్య ప్రసంగీకులుగా ఫెలో షిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్,పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయే ల్ హాజరై ప్రసంగించారు.

విజయ చైతన్య అంత్యక్రియలు

ఆస్ట్రేలియా నుంచి 12 రోజులకు ఇంటికి చేరిన మృతదేహం

ప్రజాశక్తి-కందుకూరు : ఆస్ట్రేలియాలోని జలపాతంలో ప్రమాదవశాత్తు మునిగి మృతిచెందినవారి మతదేహాలు 12 రోజుల తర్వాత వారి ఇళ్లకు శుక్రవారం చేరాయి. ఈనెల 16న కందుకూరు పట్టణం వరపర్లవారిపాలెం కు చెందిన ముప్పరాజు విజయ చైతన్య చౌదరి(35) బాపట్ల జిల్లాకు చెందిన బొబ్బ సూర్య తేజ జలపాతంలో ప్రమాదవశాత్తు మునిగి మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆస్ట్రేలియా నుంచి ముప్పరాజు విజయ చైతన్య చౌదరి, బాపట్ల కు చెందిన సూర్య తేజ మతదేహాలను వారి సొంత ఊర్లకు తీసుకొచ్చి అంత్యక్రియలు పూర్తి చేశారు. వారి మృతదేహాలను తీసుక రావడానికి వారి స్నేహితులు, బంధువులు తీవ్రంగా ప్రయత్నించారు. వారి ప్రయత్నాలు ఫలితంగా చనిపోయిన 12 రోజులకు మతదేహాలు ఇంటికి చేరాయి. 12 రోజులు పాటు చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కడచూపు కోసం ఎదురు చూశారు. తీవ్ర విషాదంలో ఆ కుటుంబాలు ఉండిపోయాయి. శుక్రవారం ఉదయం చెన్నై ఎయిర్ పోర్ట్ కు మృత్తదేహాలు చేరగా వారి స్వగ్రామాలకు తీసుకొచ్చారు. బంధువుల కడచూపు అనంతరం ముప్పరాజు విజయ చైతన్య చౌదరి మతదేహానికి కందుకూరులో అంత్యక్రియలు నిర్వహించారు.



విజయ చైతన్య మృతదేమం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 204పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 171పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 23పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 09 ఎన్‌బి 14 ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 9పొగాకు బేళ్లను తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.358 కాగా కనిష్ట ధర రూ.205, సగటు ధర రూ.280.96గా నమోదు కాగా, వేలంలో 13మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

కొనసాగుతున్న 'శిక్షా సప్తాహ్'

ప్రజాశక్తి-ఉదయగిరి : శిక్షా సప్తాహ్ 5వ రోజు కార్యక్రమాలను మండల విద్యాశాఖ అధికారి విద్యాశాఖ అధికారి–2 తోట శ్రీనివాసులు పర్యవేక్షించారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శకునాలపల్లి పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు ప్రతిరోజూ షెడ్యూల్ ప్రకారం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పాఠశాల అటెం డెన్స్ రిజిస్టర్స్ పిఎం పోషణ్ రిజిస్టర్స్‌ను తనిఖీ చేసి రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పివి రత్నం పాల్గొన్నారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వాహనాలను ఆత్మకూరు ఆర్‌టిఒ రాములు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలపై అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనం వెంట అవసరమైన ధ్రువపత్రాలను ఉంచుకోవాలని ద్విచక్ర వాహనాలను తప్పనిసరిగా హెల్మెంట్ అంతరించాలని సూచించారు. ఆయనవెంట సిబ్బంది ఉన్నారు.

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : సాగులో ఉన్న మినుము పంటను సహాయ వ్యవసాయ సంచాల పి.చెన్నారెడ్డి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం చెన్నారెడ్డి మాట్లాడుతు మినుములో ఎల్లోమొజాయిక్ వైఎంయు వైరస్ తెగులు సోకినట్లు తెలిపారు. నివారణకు లేటరు నీటికి 0.5 గ్రాములు అసటామాప్రైడ్ పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ రాజశేఖర్ రెడ్డి, విఎఎ స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గండిపాలెం గ్రామపంచాయతీలో శుక్రవారం సచివాలయ సిబ్బంది అందిస్తున్న ఆధార్ సేవలను ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పంచాయతీ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

వెన్నవాడలో గ్రామసభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వెన్నవాడ గ్రామ పంచాయతీలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. గ్రామసభలో డెంగీ, మలేరియా వ్యాధులపై పారిశుధ్యం, జల్ జీవన్ మిషన్ గురించి ప్రత్యేక సభ నిర్వహించారు. అనంతరం ఇంటి ఇంటికి తడి, పొడి చెత్తల స్వీకరణకు చెత్త బుట్టలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, ఎంపిటిసి కంభంశెట్టి ప్రమీల, టిడిపి నాయకులు ఏలూరు కిరణ్, పంచాయతీ వార్డు మెంబర్, జనసేన నాయకులు పసుపులేటి శ్రీరామ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, దీప, రుచిత, శ్రీను పాల్గొన్నారు.

సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు బహూకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఉమామహేశ్వరపురం పంచాయతీ కార్యాలయానికి శుక్రవారం గట్టల సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఫొటోలను శుక్రవారం ఉమామహేశ్వరపురంలోని పంచాయతీ కార్యదర్శి కృపామయికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోకులాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ గోకులాలకు దరఖాస్తు చేసుకోవాలని మండలం పశువైద్యాధికారి ప్రసాద్ శుక్రవారం తెలిపారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్, సొంత స్థలం, ఉపాధి జాబ్ కార్డ్, కలిగి ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకోవాలని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

వరిపంట పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరులో శుక్రవారం వరి పంట పొలాలను శుక్రవారం వ్యవసాయ అధికారి శ్రీనివాస చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు, పురుగుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. 17 నుంచి 20 కేజీ మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో వాడితే సరిపోతుందని రైతులకు వివరించారు. కాంప్లెక్స్ ఎరువులు వాడాలని తెలిపారు.

కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి : వివిధ రేజిమెంట్లకు చెందిన 587మంది సైనికుల ప్రాణ త్యాగంతో కార్గిల్ యుద్ధంలో భారత్‌కు విజయం లభించిందని కార్గిల్ యుద్ధవీరుడు మారుబోయిన యానాది పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కావలి మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బిఎస్ఎన్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు బి.వి. రాజారావు నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీలో అఖిల భారతీయ పూర్వ సైనిక సేవాపరిషత్, రెడ్ క్రాస్, రోటరీక్లబ్ తదితర సంస్థల ప్రతినిధులు సంఘీభావంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో గాయపడిన సైనికుడు మారుబోయిన యానాదిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రాజారావు, పూర్వ సైనిక సేవాపరిషత్ ప్రతినిధి ఎం.జమున, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది, రోటరీ క్లబ్ ప్రతినిధులు సత్యవతి, సలీమ్ బేగ్, గోపిక్రిష్ణ, మాజీ సైనికులు ఎం.వి.బి రాజారావు, కోటేశ్వరరావు, సురేంద్ర కుమార్, రహీమ్ బాషా, జాన్, శ్రీనివాసులు, సాలోమాన్, సతీష్‌బాబు, వెంకటేశ్వర్లు, వెంకటరమయ్య, రమణయ్య, చిట్టిబాబు, నరసారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ట్రంక్ రోడ్డు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇనకల సాయిప్రసాద్ మాట్లాడుతూ వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం.వి.లక్ష్మయ్య, హోం గార్డు శ్రావణ్‌కుమార్, బైక్ రైడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు పురపాలక సంఘం సచివాలయం సిబ్బందితో సీనియర్ సివిల్ జడ్జి బి రాజేష్ శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మున్సిపల్ ఎఇలు జాఫర్ ప్రసాద్, వరలక్ష్మి ఆర్‌ఐ ఖాసీం, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకుముడత తెగులుపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి కోవూరు : వరిసాగు చేస్తున్న రైతులు ఆకుముడత తెగులుపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి అన్నారు. మండలంలోని లేగుంటపాడులో శుక్రవారం వరిపొలాలను సందర్శన చేశారు. అనంతరం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేశారు. అధికారుల సూచనల సలహాలు పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలన్నారు. ఎడి సుజాత, ఎఒ ఇందిరావతి, వంశీ, శ్వేత, నారాయణ విఆర్‌ఓ, నాగేశ్వరరావు తదితరులున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల ప్రకారం అభివృద్ధి పనులను సంబంధించి, శుక్రవారం కావలి మానస హాల్ రోడ్, ట్రంక్ రోడ్ సైడ్ డ్రైయినేజ్ పూడికతీతలను మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. ఆయన స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కలిగిరి : పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు తెలిపారు. కలిగిరి పంచాయతీలో శుక్రవారం డ్రైడే సందర్భంగా పలువీధుల్లో బ్లీచింగ్ ఫోగింగ్ చర్యలు చేపట్టించారు. విస్తరణాధికారి వెంకటేశ్వర్లు మధు, కార్యదర్శి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎంఎస్ రాజుకు సన్మానం

ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర అధ్యక్షులు, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజును విజయవాడ నగరంలోని ఎంటిఆర్ భవన్‌లో మాదిగ శాసనసభ్యులు జరిగిన ఆత్మీయ సన్మానసభలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అధ్యక్షులు స్వర్ణ కోటయ్య, ఉప్పుటూరి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కారం చేయమని కోరుతూ రాష్ట్ర యుటిఎఫ్ పిలుపు మేరకు యుటిఎఫ్ జిల్లా శాఖ శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి శేషులు చలపతి శర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కొత్త ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జిఒ నెంబర్ 117 రద్దుచేసి జిఒ ఎంఎస్ నెంబర్ 55 తేదీ 23.4 2021 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీ ప్రైమరీతో పాటు ఒకటి నుండి ఐదు తరగతులు ఒకే పాఠశాలగా నడపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని, హైస్కూల్స్ నందు రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి మినహాయింపు నిచ్చి పనిభారం తగ్గించాలన్నారు. హైస్కూల్స్‌లో నాన్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

టీచింగ్ సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కిలోమీటరు పైబడి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్నం భోజనం మెనూ సవరించాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాలలో ప్లస్ టు స్కూల్స్ ను ఏర్పాటు చేయాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్‌టిలను, భాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేపట్టాలన్నారు. కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్ల సర్వీసును వెంటనే విడుదల చేయాలి, పీజీటీలకు జూనియర్ లెక్చరర్ హోదాలో కల్పించాలని, ఎయిడెడ్ నుండి స్థానిక సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలో అబ్జార్ప్ అయిన ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, మినిమం టైంస్కేలు ఉపాధ్యాయుల సర్వీసును రెగ్యులర్ చేయాలని, ప్లస్ టు పాఠశాలల్లో పిజిటి పోస్టులను పదోన్నతులు కల్పించాలన్నారు. పాఠశాలలకు రావలసిన అన్నిరకాల గ్రాంట్లు మంజూరు చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శి ఎన్. సురేంద్రబాబు, కె.నాగిరెడ్డి, ఎస్‌కె.ఖాజావలీ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె.జమీర్ అహ్మద్, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ బి.పార్వతీశం, నెల్లూరురూరల్, వెంకటాచలం మండలాల ప్రధాన కార్యదర్శులు రియాజ్ అహ్మద్, సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని బొమ్మవరం పంచాయతీలో పల్లవోలు బుజ్జమ్మ అనే దివ్యాంగురాలు మృతి చెందిన ఘటనపై సిఐటియు నాయకులు మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సభ్యుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ బొమ్మవరం పంచాయతీలో పల్లవోలు బుజమ్మ అనే దివ్యంగురాలు బహీనమై మంచలో ఉన్నదని, సోమవారం ఆమెకు రెండు సార్లు విరోచనాలు కాగా ఆమె తల్లి వైద్య సిబ్బంది వద్ద వెళ్లి మాత్రలు, ఓఆర్ఎస్ తీసుకొని వచ్చి వేసినది రోజు మాదిరిగానే మృతురాలి తల్లి రాత్రి నీళ్ల తపాలనే క్రమంలో ఆమె స్పృహలో లేదని, ఆ రాత్రికే మృతి చెందిందని ఆమె తల్లి చెప్పిందన్నారు. వారి కుటుంబంలో కానీ చుట్టూ పక్కల గానీ డయేరియాతో బాధపడుతున్న



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వారు లేరన్నారు. కేవలం ఆ పంచాయతీలో పనిచేస్తున్న ఆశ వర్కర్‌ను ఉద్యోగం నుండి తొలిగించాలనే ఉద్యేశంలో స్థానిక అధికార పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిరుద్యోగులు అయిన ఆశ, అంగన్‌వాడీ, విఒఎల మీద ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేసి ఉద్యోగాల నుండి తొలగించమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. స్కీమ్ వర్కర్‌లకు అండగా సిఐటియు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ గ్రామంలో శుక్రవారం ఉదయం పొలాల్లో మేత కోసం వెళ్లిన నాలుగు గేదెలు 11 కెవి విద్యుత్ లైన్‌వైర్లు తగలడంతో గేదెలు అక్కడే మరణించాయని, గేదెలు రైతు ద్వారా కొండయ్యగా గుర్తించారు. గేదెల విలువ సుమారు రెండున్నర లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జెబి కళాశాలలో ఇన్‌ఛార్జి విసి సందర్శన

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలను శుక్రవారం విక్రమ సింహపురి ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు సందర్శించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో విద్యా సంబంధించిన విషయాలపై సమీక్ష జరిపారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో నిముఖ్యమైన విభాగాలు, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, క్రీడా మైదానం, జేబీ గార్డెన్‌లను సందర్శించి ప్రశంసించారు. విశ్వోదయ వ్యవస్థాపకులైన డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కృషిని, అంకిత భావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వి.సి.ని సన్మానించారు.

మరుగుదొడ్లను తప్పనిసరిగా నిర్మించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ప్రతి గ్రామంలో మరుగుదొడ్డి లేని వారు నిర్మించుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని స్వచ్ఛభారత్ ఎంఆర్‌సి శివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దేవరాయపల్లె బిట్–2, కొత్తపల్లి, మినగల్లు, శంకర నగరం, రేవూరు, గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి ఉచితంగా కొళాయిలు ఇచ్చి తాగునీరు సరఫరా చేస్తారన్నారు. మరుగుదొడ్డి లేని వారు పంచాయతీ కార్యదర్శి, ఇంజనీర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలన్నారు. గ్రామంలోని ప్రజలు అర్జీలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు జున్నె అహ్మద్, శ్రావణి, మనోహర్, విఆర్‌ఒ మీరావలీ, సర్పంచులు ఓబులమ్మ, నర్సింహులు, బుజ్జమ్మ, పెంచలయ్య, మాజీ సర్పంచులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి, శాఖమూరి వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బొమ్మవరంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని బొమ్మవరం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో పల్లవోలు బుజ్జమ్మ వాంతులు, విరోచనాలతో గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్‌మస్రూర్ మృతురాలు బుజ్జమ్మ నివాసాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల వద్ద వివరాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించి, పారిశుధ్య పనులు చేపట్టామన్నారు. నీటి శాంపిల్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. మృతురాలు డయేరియాతో మృతి చెందలేదన్నారు. కుటుంబ సభ్యులకు బుజ్జమ్మ మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ కె.లక్ష్మీదేవి, మండల పరిషత్ విస్తరణ అధికారి డి.రమేష్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డయేరియా నివారణపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జలజీవన్ మిషన్ ఒడిఎఫ్ అవగాహన వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఆరోగ్య అధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం బిట్ –1 సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు సభ్యులకు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాపై అప్రమత్తంగా ఉంటూ ఒఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని సూచించారు. చిన్నారులపై అప్రమత్తంగా ఉండాలని తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని అదేవిధంగా వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని తెలిపారు. క్షయ నివారణ కోసం బిసిజి టీకాలు 18



మాట్లాడుతున్న అధికారులు

సంవత్సరాల నుంచి 60యేళ్ల పైబడిన వారికి వేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఆశ కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించి ఇంట్లోని వ్యక్తులకు ఏదైనా మచ్చలు కనిపించిన వెంటనే వారిని డాక్టర్ వద్దకు పరీక్ష నిమిత్తం పంపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, పంచాయతీ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ కరీముల్లా, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలు కల్పించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పించాలని ఆర్‌డిఒకు ఆంధ్ర విద్యార్థి సంఘం శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మహంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. ప్రస్తుతం వర్షాకాలం మొదలైంది. సరైన సౌకర్యాలు ప్రభుత్వ వసతి గృహాలలో లేవని, ఎప్పుడు బిల్డింగు కూలిపోతుందోనని తెలియక విద్యార్థుల ప్రాణాలు అరిచేతులతో పెట్టుకొని వసతి గృహాలలో ఉంటున్నారన్నారు. నియోజకవర్గంలో మర్రిపాడు, రేవూరు, వసతి గృహాల



పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి పక్కా పవనాలు నిర్మించి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి కూడా స్పందించి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల స్థితిగతులు తెలుసుకొని వెంటనే వాటి సదుపాయాలు కల్పించి పక్కా భవనాలు నిర్మించే విధంగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకుడు శ్రీరామ్, ఆదిత్య, పూర్ణేష్, తిరుమల, ఆశిష్, శ్రీను, ఆశిక్, మనోజ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల స్టిక్కర్లు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు : ఆవాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని రంగనాయకులపేటలో ఉన్న పిఎంఆర్ హైస్కూల్‌లో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహమ్మద్ సహకారంతో రూపొందించబడిన స్వాతంత్ర్య సమరయోధుల స్టిక్కర్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, నగర కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ అమానుల్లా, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవియన్స్ డే) ను నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం 24మంది పోలీసులు వారి యొక్క సమస్యల గురించి (ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) నేరుగా మాట్లాడారన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తమ విధుల పట్ల అంకితభావంతో మెలగాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల, అర్బన్ హెల్త్‌సెంటర్ల వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిఎల్‌ఎటిఒ డాక్టరు ఖాదరవల్లి, డిపిఎంఒ డాక్టరు ఎం.రమేష్, డిఎంఒ హుస్సేనమ్మ, కందుకూరు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టరు ప్రియంవద, డిఎస్ఒ డాక్టరు ఎస్ భాస్కర్, డిమో బి.శ్రీనివాసరావు, డిప్యూటీ డిమో కె.కనక రత్నం, డిపిఒ డాక్టర్ రమేష్ తదితరులున్నారు.

ఘనంగా 'కార్గిల్ విజయ్ దివాస్'

ప్రజాశక్తి-నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులు నుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ చౌర్యంను పూర్తిగా అరికట్టాలని, విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని సిజిఎం ఆదిశేషయ్య హెచ్చరించారు. శుక్రవారం విద్యుత్ భవన్‌లోని స్కాడా కార్యాలయంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్య సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు జిల్లా డి.పి.ఇ. విజిలెన్స్ విభాగం వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బి.జగదీష్, సుధాకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీనివాసులు, వెంకటరామరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సుధీర్ పాల్గొన్నారు.

జూనియర్ లైన్‌మెన్‌పై దాడి అమానుషం

ప్రజాశక్తి-నెల్లూరు : విడవలూరు మండలం ఊటుకూరు సెక్షన్‌లోని వెంకటరెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్‌శాఖ జూనియర్ లైన్ మెన్ గ్రేడ్–2 నవీన్‌పై 22వ తేదీన జరిగిన దాడి అమానుషమని, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఇ వి.విజయన్ తెలిపారు. దాడికి పాల్పడిన పామంచి బాలసుబ్రమణ్యం, పామంజి సునీల్‌పై విడవలూరు పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు.

మంత్రిని కలిసిన సేవాసంస్థల ప్రతినిధులు



ప్రజాశక్తి-ఉదయగిరి : ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రాష్ట్ర స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య ప్రతినిధులు కలిశారు. శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రాష్ట్ర స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య అధ్యక్షులు, పి.వి. రమణయ్య, సమాఖ్య, ప్రతినిధులు తోకలిసి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులలో, తగినంత సిబ్బంది, పరికరాలు, లేవని నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలుగా మార్చారని కానీ, ఆసుపత్రిలో మహిళ గైనకాలజిస్ట్ పిల్లల డాక్టర్లు తగినంత సిబ్బంది లేరని కడప జిల్లా బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా గైన్ కాల్ లిస్టు, రేడియాలజిస్టు, పిల్లల డాక్టర్లు లేరని 50 పడకల ఆసుపత్రి ఉన్న సరైన వస్తువులు లేవని అన్ని జిల్లాల ప్రభుత్వ ఆసు పత్రులను విజిట్ చేసి సిబ్బందిని నియమించి, సరైన వసతులు కల్పించాలని కోరగా వెంటనే ఆయన స్పందించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సెక్రటరీ, పికె ప్రకాష్, రాష్ట్ర స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య ముఖ్య సలహాదారు, మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వ వైద్యశాలలకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిసిహెచ్ఎస్ రమేష్ కోరారు. కోవూరు సామజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడతూ ప్రతి రోగికి ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే విధంగా డాక్టర్లు పనిచేయాలన్నారు. రోగి ఆరోగ్యం విషయంలో అలసత్వం వద్దన్నారు. హాస్పిటల్‌లో ఉన్న రోగులను ఆయనే యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. గుండెపోటు వచ్చే రోగులకు అత్యవసర సమయంలో వేసే ఇంజక్షన్ ఉచితంగా వేస్తున్నామన్నారు. అవి అందుబాటులో ఉన్నాయని ఆ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఆయనవెంట సూపరింటెండెంట్ వెంకట చలపతి గౌడ్ వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

మెట్ట సమస్యలపై ఎంఎల్ఎ గళం

ప్రజాశక్తి-ఉదయగిరి

డాక్టర్ల కొరత, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుతో పాటు తాగు, సాగునీరు మెట్ట ప్రాంత ప్రజల ఆకాంక్షగా సభలో మొట్ట మొదటిగా నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సమస్యల సభాధ్యక్షుల సమక్షంలో వైద్య, వ్యవసాయ మంత్రుల తక్షణమే వెనుకబడిన మెట్ట ప్రాంతానికి సహాయ అందించాలని కోరారు. శుక్రవారం అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో



అసెంబ్లీలో మాట్లాడుతున్న కాకర్ల సురేష్

మెట్టప్రాంతంలో విశాలవంతమైన భూభాగం ఉన్నప్పటికీ సాగునీరు లేక బీడు భూములుగా ఉన్నాయని సాగునీరు అందిస్తే వేలాది ఎకరాలు బంజరు భూములుగా మారుతాయిని ఆశాభవం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఉదయగిరి వింజమూరు ప్రభుత్వ వైద్యశాలలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని క్లోరిన్ ప్రభావం వల్ల ఎంతోమంది క్లోరైడ్ బాధితులు ఉన్నారని వారందరూ నెల్లూరు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుచేత ఉదయగిరి, వింజమూరులో

ఆయన పాల్గొని మాట్లాడుతూ 8 మండలాలు 80వేల కుటుంబాలు కలిగిన పెద్ద నియోజకవర్గం ఎక్కువ మంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ముఖ్యంగా జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల పైబడి దూరంలో ఉన్న మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, వైద్యం నోచుకోక అనేకమంది రోగస్తులుగా మిగిలి ఉన్నారని మరి కొంతమంది ప్రాణాలు విడిచారని వివరించారు. ఎనిమిది మండలాల్లో ఉన్న కొన్ని మారుమూల గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేదని మంచినీటి కోసం కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితిలు ఉన్నాయని తెలిపారు. డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సభాపతి ద్వారా కోరారు. బిపి షుగర్ మిషన్లు చూడని ఎంతోమంది అభాగ్యులు ఉన్నారని అందుచేత హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా అసెంబ్లీలో కోరారు. నియోజకవర్గంలో ఎక్కువమంది ఆరోగ్య ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మెట్టవాసులకు వైద్య ఖర్చులు తగ్గించి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ముందుగా శాసనసభ్యులుగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు యువనేత నారా లోకేష్‌కు నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపారు.



ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

ముసునూరు దివ్యాంగుల కాలనీలో దివ్యాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం కలిగిరి మండలం ఆయుష్ శాఖ వైద్యులు డాక్టర్ టి.రోహిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 68మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ టి.మాధవి, మెంబర్ కె.రాజ్యలక్ష్మి, వైద్యశాల కాంపౌండర్లు కృష్ణకుమార్, ఎం.ఎన్.ఒ. సుబ్రహ్మణ్యం, టిడిపి కావలి నియోజకవర్గ అధ్యక్షులు నన్నూరు మాధవరావు, దివ్యాంగుల నేతలు శైలేష్, శెట్టిపల్లి రామయ్య, సి.హెచ్. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమణదారులపై కేసు నమోదు

ప్రజాశక్తి -వరికుంటపాడు : ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని గుట్టుచప్పుడు కాకుండా చదును చేస్తున్న వైనం మండలంలోని విరువూరులో శుక్రవారం చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 69లో అనాదిన ప్రభుత్వ భూమి 2.50సెంట్లు, 167లోని



2ఎకరాలు మంద బైలు భూమిని ఆక్రమించుకొని క్రిష్ణగాంధీపురంకు చెందిన కొండూరు నారాయణ, కొండాయపాలెంకు చెందిన మహాలక్ష్మయ్య డోసెర్‌తో చదును చేస్తున్నారు. గుర్తించిన స్థానికులు విఆర్‌ఒకు సమాచారం అందించారు. ఆయన తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లి ఆమె సూచనల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని విఆర్‌ఒ, విఆర్‌ఎలు అక్కడికి చేరుకొని ఆక్రమణను అడ్డుకున్నారు. అనంతరం కొండూరు నారాయణ, మహాలక్ష్మయ్య తో పాటు డోసెర్ వాహనంను పోలీస్లకు అప్పగించారు. వారిపై పోలీస్ లు కేసు నమోదు చేసినట్లు పోలీస్ లు తెలిపారు.

కంటి సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-సంగం

సంగం మండల విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల పిల్లల్లో ఏర్పడే కంటి సమస్యలపై జిల్లా అంథత్వ నివారణా సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్యనిపుణులు ఎం.శ్రీలేఖ హెడ్‌మాస్టర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరుచుగా పిల్లల్లో వచ్చే హస్వ దృష్టి, దీర్ఘ దృష్టి, గ్లకోమా, కండ్ల కలక వంటి వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. త్వరలోనే పాఠశాలలోనే పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్లు, పరికరాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జానకీ రామ్, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.